## క్లుప్తంగా

### దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



**నిజామాబాద్‌నాగారం:** దివ్యాంగుల సమస్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తానని విశ్రాంత ఐఏఎస్ అధికారి డి చక్రపాణి అన్నారు. బుధవారం నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్‌లో నిర్వహిస్తున్న దివ్యాంగుల పాఠశాలను విశ్రాంత ఐఏఎస్ అధికారి డి చక్రపాణి సందర్శించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో 33 ఏళ్ల క్రితం కలెక్టర్‌గా పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం టీఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు, సైనికుడిని సన్మానించారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపాల్‌జ్యోతి, మానసిక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, రమణస్వామి, టీఎస్‌ఆర్ ఫౌండేషన్ అశోక్ కుమార్, జిల్లా సైనిక వెల్ఫేర్ అధ్యక్షుడు హరప్రసాద్ పాల్గొన్నారు.

### ఎన్‌డీసీసీబీ వైస్ చైర్మన్‌కు ఎమ్మెల్యే పరామర్శ



**మోపాల్:** నగరశివారులోని బోర్గాం(పి)లో ఎన్‌డీసీసీబీ వైస్ చైర్మన్, సొసైటీ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి తల్లి నల్ల మంగమ్మ మృతిచెందడంతో వారి కుటుంబాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, బాడ్సి సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, మోపాల్ మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు.

### విద్యార్థులకు జామెట్రీ బాక్సులు అందజేత

**నిజామాబాద్ రూరల్:** శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జెడ్పీహెచ్‌ఎస్ కాలూర్ పాఠశాల విద్యార్థులకు 80 జామెట్రీ బాక్సులు, 150 పెన్నులను అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తెలిపారు. సంస్థ ప్రతినిధులు రామ్ మోహన్, శ్రీనివాస్, రాజశేఖర్, బాలశేఖర్, ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రోత్సాహకాలు అందజేత

**ధర్పల్లి:** మండలంలోని దుబ్బాక ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న 60 మంది విద్యార్థులకు ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రూ. వెయ్యి చొప్పున ఆర్థికసాయాన్ని అందజేశారు. ఎంఈవో రమేశ్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రాజారెడ్డి సహకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందిస్తున్న ఉల్లాస్ ట్రస్ట్ ప్రతినిధులు అశ్విన్ స్వప్న దంపతులు తెలిపారు.

### అదృశ్యమైన బాలుడి ఆచూకీ లభ్యం

**ఖలీల్‌వాడి:** జిల్లా కేంద్రంలో అదృశ్యమైన బాలుడి ఆచూకీ లభ్యమైనట్లు ఐదో టౌన్ ఎస్సై గంగాధర్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. చంద్రశేఖర్ కాలనీకి చెందిన సుమయ్య బేగమ్ తన ఎనిమిదేళ్ల కొడుకు మహమ్మద్ హుస్సేన్‌ను భారతీరాణి కాలనీలో ఉన్న తన అమ్మ సమీనా బేగం ఇంటి వద్ద మంగళవారం వదిలి వెళ్లింది. బాలుడు బుధవారం ఉదయం 8 గంటల సమయంలో బయట ఆడుకోడానికి వెళ్లి సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబీకులు చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో సమీనాబేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు. బాలుడు ఆడుకుంటూ సమీపంలో ఉన్న బాబన్ సాహబ్ పహడ్ దర్గా వద్ద ఉన్నట్లు గుర్తించారు. వెంటనే బాలుడిని అతని తల్లి దండ్రులకు అప్పగించినట్లు ఎస్సై గంగాధర్ పేర్కొన్నారు.

### డ్రంకన్ డ్రైవ్‌లో ఒకరికి రెండు రోజుల జైలు

**ఖలీల్‌వాడి:** డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఒకరికి మెజిస్ట్రేట్ నూర్జహాన్ రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు ట్రాఫిక్ సీఐ ప్రసాద్ బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ 13 మందిని కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ పేర్కొన్నారు. ఇందులో 12 మందికి రూ. 15 వేల జరిమానా విధించగా ఆర్మూర్‌కు చెందిన సయ్యద్ అజ్జుకు రెండు రోజుల జైలు శిక్షను మెజిస్ట్రేట్ విధించినట్లు సీఐ ప్రసాద్ తెలిపారు.

### జీపీకి ఫ్రీజర్ అందజేత

**డిచ్‌పల్లి:** మండలంలోని ఘన్‌పూర్‌కు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు బుధవారం మృతదేహాన్ని పరిచే ఫ్రీజర్‌ను జీపీకి అందించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, జీపీ కార్యదర్శి, హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీలో ఎగురవేసిన జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అధికారులు



కాంగ్రెస్ భవన్‌లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి



బెటాలియన్‌లో తెలంగాణ అడిషనల్ కమాండెంట్ సాంబశివరావు



నగరంలోని విద్యుత్ ప్రగతిభవన్‌లో ఎస్‌ఈ రవీందర్

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

- జాతీయ జెండాలను ఆవిష్కరించిన నేతలు, అధికారులు

**నిజామాబాద్ సిటీ/ సిరికొండ/ ధర్పల్లి/ డిచ్‌పల్లి/ మోపాల్/ సుభాష్‌నగర్/ నిజామాబాద్ రూరల్/ నిజామాబాద్‌నాగారం/ నిజామాబాద్ లీగల్/ జక్రాన్‌పల్లి:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పా లన వివరిస్తూ ప్రజాపాలన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బల్దియా కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, నుడా కార్యాలయంలో చైర్మన్ కేశవేణు, కాంగ్రెస్ భవన్‌లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించా రు. సిరికొండ, ధర్పల్లి, డిచ్‌పల్లి, మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాల్లో ప్రజాపాలన వేడుకలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో స్ జిల్లా కార్యాలయ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రి న్సిపాల్ ఎస్ కృష్ణమోహన్, జిల్లా కోర్టు ప్రాంగ ణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,



ధర్పల్లిలో..

జక్రాన్‌పల్లిలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



టీఎన్జీవోస్ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించిన నాయకులు



బల్దియా ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్



జక్రాన్‌పల్లిలో అధికారులు



డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయంలో..



ఎన్‌డీసీసీబీ కార్యాలయంలో..



ప్రభుత్వ మెడికల్ కళాశాలలో..



సిరికొండ ఐకేపీ కార్యాలయంలో..



మోపాల్ తహసీల్ కార్యాలయంలో..



నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ఆవిష్కరించారు.

## పంటలను గిడ్డంగుల్లో భద్రపర్చుకోవాలి

- జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌రావు

**మోపాల్:** రైతులు పండించిన పంటలను గిడ్డంగుల్లో భద్రపర్చుకోవాలని, గిట్టుబాటు ధర వచ్చిన సమయంలో విక్రయించుకోవాలని జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌రావు సూచించారు. బుధవారం నగర శివారులోని బోర్గాం(పి) సొసైటీలో గిడ్డంగుల అభివృద్ధి నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గిడ్డంగుల్లో పంటలను భద్రపర్చుకున్న సమయంలో పొందిన రసీదుల ఆధారంగా రైతులు బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని తెలిపారు. అనంతరం గిడ్డంగుల అభివృద్ధి నియంత్రణ సంస్థ ఐసీఎం డాక్టర్ శ్యాంకుమార్ మాట్లాడుతూ.. రైతులు గోదాములను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న డీసీవో శ్రీనివాస్‌రావు

కార్యక్రమంలో సహకార శాఖ అధికారి సరస్వతి, సొసైటీ వైస్ చైర్మన్ జయకృష్ణారెడ్డి, డైరెక్టర్లు గంగదాస్, సాయిరెడ్డి, మోహన్, నారాయణ, రైతులు సూర్యారెడ్డి, చిట్టి సాయిరెడ్డి, సుభాష్, రాజారెడ్డి, హన్మాండ్లు, పండరి, వ్యాపారులు, సొసైటీ సిబ్బంది నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### యూరియా కోసం బారులు తీరిన రైతులు



**సిరికొండ:** మండలంలోని తూంపల్లి సొసైటీ వద్ద యూరియా కోసం రైతులు బుధవారం బారులు తీరారు. సొసైటీకి మంగళవారం 225 సంచుల యూరియా వచ్చింది. బుధవారం పంపిణీ చేస్తారని ఉదయం ఆరు గంటల నుంచే రైతులు సొసైటీ వద్దకు తరలివచ్చారు. అధికారులు వచ్చేంత వరకు వరుసలో నిలబడలేక చెప్పులను వరుసలో ఉంచారు. పోలీసుల సహకారంతో ఏవో నర్సయ్య, సొసైటీ సీఈవో దేవిలాల్, సిబ్బంది ఒక్కో రైతుకు రెండు సంచుల చొప్పున యూరియాను పంపిణీ చేశారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**డిచ్‌పల్లి:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడాపోటీల్లో రాణించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య సూచించారు. బుధవారం మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా జెడ్పీ పాఠశాలను సీపీ సందర్శించారు. పాఠశాలకు రూ.60వేలు విలువ గల క్రీడాపరికరాలను ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి వితరణ చేశారు. ఈ క్రీడాపరికరాలను సీపీ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. సీపీ మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ పీడీగా అవార్డు తీసుకున్న పీడీ స్వప్నను సీపీ సన్మానించారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి సీఐ వినోద్, ఎస్సై ఎండీ షరీఫ్,



విద్యార్థులకు క్రీడాపరికరాలు అందిస్తున్న సీపీ సాయిచైతన్య

పాఠశాల హెచ్‌ఎం బి.సీతయ్య, ఖిల్లా రామాలయ కమిటీ చైర్మన్ జంగం శాంతయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సావిత్రి, గ్రామపెద్దలు బూస సుదర్శన్, నర్సారెడ్డి, యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



బీజేపీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్‌పాల్, జిల్లా అధ్యక్షుడు దినేశ్ పటేల్



గురుద్వారాలో ప్రార్థనలు చేస్తున్న జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి

**సుభాష్‌నగర్/ ధర్పల్లి/ సిరికొండ/ మోపాల్/ నిజామాబాద్ రూరల్:** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బీజేపీ నాయకులు, అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. ప్రధాని మోదీ యుగపురుషుడని అన్నారు. జీజీహెచ్‌లో పార్టీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ధర్పల్లి మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఆలయంలో పూజలు నిర్వహించారు. సఫాయి కార్మికులకు చేతు గ్లౌజులు, డెటాల్ సబ్బులను అందజేశారు. సిరికొండ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర నాయకుడు పెద్దోళ్ల గంగారెడ్డి హాజరయ్యారు. శుభోదయం పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. మోపాల్ మండల కేంద్రంలోని కేజీబీవీలో పదోతరగతి విద్యార్థినులకు బీజేపీ నాయకులు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. నగరంలోని గాజుల్‌పేటలో ఉన్న గురుద్వారాలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

### చట్టాలపై అవగాహన తప్పనిసరి



**నిజామాబాద్ లీగల్:** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి. ఉదయభాస్కర్ రావు అన్నారు. నగరంలోని అంబేడ్కర్ కాలనీలో బుధవారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఏడాదికి రూ. మూడు లక్షలకన్నా ఆధాయం తక్కువ ఉన్న వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

### ఘనంగా విశ్వకర్మ జయంతి



ఆర్యనగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



మైలారంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న యూత్ సభ్యులు

**నిజామాబాద్ రూరల్/ సిరికొండ/ ధర్పల్లి:** ఆర్యనగర్‌లోని హనుమాన్ మందిర కమిటీ హాల్‌లో విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వ సృష్టికర్త విశ్వకర్మ భగవాన్‌కు పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు వెంకటేశం, రమేశ్, అంజయ్య, గంగేశ్వర్, లక్ష్మీనారాయణ, రామస్వామి, విశ్వనాథ్, సంఘ సభ్యులు వెంకటచారి, గంగాధర్, పురుషోత్తం, దేవ శర్మ, అశోక్, రాంబాబు పాల్గొన్నారు. సిరికొండ మండలంలోని న్యావనందిలో విశ్వకర్మ చిత్ర పటానికి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పూజలు చేశారు. ధర్పల్లిలో మండలంలో మైలారంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు శోభాయాత్ర నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు చేశారు.

## సీఎం సలహాదారుకు వినతులు

**నిజామాబాద్‌నాగారం:** ఉద్యోగుల సమస్యలపై జిల్లాకు వచ్చిన సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి టీఎన్జీవోస్, రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో విన్నవించారు. అనంతరం వేం నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, శశికాంత్ రెడ్డి, విశాల్, మారుతి, సునీల్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో రోస్టర్ పాయింట్‌ల విధానంలో మాలలకు అన్యాయం జరుగుతుందని వెంటనే తమకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ ఆధ్వర్యంలో జిల్లా మాల మహానాడు కార్యవర్గ సభ్యులు సీఎం సలహాదారుడికి వినతిపత్రం అందజేశారు. జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చొక్కం దేవీదాస్, నాంది వినయ్ కుమార్, ఆసది గంగాధర్, పి.చంద్ర కాంత్, బీస భూమయ్య, శంకరయ్య, బాలస్వామి, దొడ్డి మోహన్, భూషణ్, గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మాలమహానాడు నాయకులు

### దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

**నిజామాబాద్ రూరల్:** నగరంలోని సీతారాంనగర్ కాలనీలో ఉన్న అభయాంజనేయ ఆలయం వద్ద యువ నేత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### రైతులను ఆదుకోండి

**నిజామాబాద్ రూరల్:** ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా జిల్లాకు వచ్చిన సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి కంఠేశ్వర్‌లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గంలో వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పీసీసీ డెలిగెట్ శేఖర్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నూడా చైర్మన్ కేశవేణు, మాజీ ఎమ్మెల్సీ ఆరికెల నర్సారెడ్డి, మునిపల్లి సాయారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



సీఎం సలహాదారునితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

### సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో విద్రోహ దినం



**నిజామాబాద్ సిటీ/ డిచ్‌పల్లి:** భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని నెత్తుటేరులో ముంచిన సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు చీకటి రోజని, తెలంగాణ ప్రజలకు విద్రోహ దినమని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. కోటగల్లి ఎన్‌ఆర్‌భవన్‌లో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్రోహ దినం సదస్సు నిర్వహించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులను అణచడానికి జవహర్‌లాల్ నెహ్రూ కుట్రలు పన్నారని అన్నారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి పుట్ట వరదయ్య ఆధ్వర్యంలో నాగారంలో విద్రోహ దినోత్సవం నిర్వహించారు. నాందేవ్‌వాడలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన తెలంగాణ సాయుధ రైతాంగ సభ నిర్వహించారు. కార్యదర్శివర్గ సభ్యురాలు నూర్జహాన్, నాయకులు పాల్గొన్నారు. డిచ్‌పల్లిలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా డిచ్‌పల్లి మండల కార్యదర్శి బోశెట్టి మురళి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ సభ నిర్వహించారు. మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు పాల్గొన్నారు.



## సంక్షిప్తం

**ఆర్థిక సాయం అందజేత**

**ధర్పల్లి:** మండలంలోని వాడి గ్రామంలో గత నెలలో కురిసిన భారీ వర్షాలకు ముత్యాల చెరువు తెగిపోవడంతో భారీ వరద ప్రవాహానికి వాడి గ్రామం ముంపుకు గురైంది. వరద తాకిడికి గ్రామ బస్టాండ్ ప్రాంగణం కోతకు గురి కావడంతో గ్రామానికి చెందిన గల్ఫ్ దేశంలో పనిచేస్తున్న యువకులు బస్టాండ్ మరమ్మతుల కోసం రూ.30 వేల ఆర్థికసాయాన్ని వీడీసీ సభ్యులకు బుధవారం అందజేశారు. అనంతరం యువకులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో కర్క సృజన్, వీడీసీ చైర్మన్ సాయిలు, గంగారెడ్డి, గంగామోహన్, భాస్కర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**పోస్టర్ల ఆవిష్కరణ**

**నిజామాబాద్ సిటీ:** కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాలు పెంపు కోసం ఈ నెల 22న నిర్వహించే చలో ఎస్‌పీడీ ఆఫీస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముస్కె సుధాకర్ కోరారు. బుధవారం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను నిజామాబాద్ సౌత్, నార్త్ కేజీబీవీల వద్ద నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు హేమలత, అఖిల, సరోజిని, నగ్మా, రాధిక, బాలమణి, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ**

**నిజామాబాద్ సిటీ:** మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులతో స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవిబాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**క్రీడా దుస్తుల వితరణ**

**జక్రాన్‌పల్లి:** మండలంలోని చింతలూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత నిమ్మల శ్రీనివాస్ రెడ్డి అందించిన సాయంతో క్రీడా దుస్తులను ఎంఈవో శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొలిప్యాక్ సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు శిక్షణ**

**సిరికొండ:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'పోషన్ బీ పడాయి బీ'లో భాగంగా అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు బుధవారం శిక్షణ నిర్వహించారు. 3–6 ఏళ్ల పిల్లల పూర్వ ప్రాథమిక విద్య, పోషణ, పిల్లల బరువు, ఎత్తులు తీయడం, పలు విషయాలపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు అరుణకుమారి, సరిత, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తెయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ధర్నా**

**తెయూ(డిచ్‌పల్లి):** తెయూలో 12 రెగ్యులర్ కోర్సు లను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా మార్చడం సరికాదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేశ్ అన్నారు. బుధవారం తెయూ ఎస్‌ఎఫ్‌ఐ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎదుట నిరసన, ధర్నా నిర్వహించారు. అనంతరం వీసీ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి కారం చక్రి, వర్సిటీ ఉపాధ్యక్షులు నాగేంద్ర, నిరంజన్, సాయి, వెంకటేశ్, వినీత్, అక్షయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.